TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01  సంచిక : 131  ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ  శుక్రవారం.05.12.2025  పేజీలు : 8,  వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

# ఆదిలాబాద్ ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం...

## వ్యాపార కేంద్రంగా, వ్యవసాయ క్షేత్రంగా అభివృద్ధి చేస్తాం...
## తెలంగాణ రాష్ట్రంలో ఆడబిడ్డలు సంతోషంగా ఉన్నారు...
## రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి




డ్వాక్రా మహిళలకు చెక్కును అందజేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ముఖ్యమంత్రి కి కసలం నీ బోకరిస్తున్న అదిలాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ డిసెంబర్ 4, 2025: ఆదిలాబాద్ జిల్లాను వ్యాపార కేంద్రంగా, వ్యవసాయ క్షేత్రంగా అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటుచేసిన ప్రజా పాలన విజయోత్సవ సభలో జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్, బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్, ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి పలు అభివృద్ధి పనులకు శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పేద ప్రజల ఆశీస్సులతో ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని, త్వరలో హైదరాబాద్ లో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ కార్యక్రమానికి ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతిపక్షాలను సైతం కలుపుకుని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 700 ఎకరాలలో ఎయిర్ పోర్టు ఏర్పాటు కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ క్రమంలో భూసేకరణకు జీవో జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఎయిర్ పోర్ట్ కొరకు భూమి కేటాయిస్తే కేంద్ర ప్రభుత్వం అవసరమైన అనుమతులు, నిధులు మంజూరు చేసేందుకు అంగీకరించిందని, సంవత్సరం లోగా ఆదిలాబాద్ లో ఎయిర్ పోర్ట్ పనులను ప్రారంభించి ఎయిర్ బస్సులను నడిపిస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రజాపాలన చేస్తుందని, కొమురం భీమ్, రాంజీ గోండు స్ఫూర్తితో ఇంద్రవెల్లి అమరుల స్తూపాన్ని పర్యాటక కేంద్రంగా ప్రకటించడమే కాకుండా అమరుల కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవడానికి, నష్టపరిహారం అందించడానికి చర్యలు తీసుకున్నామని తెలిపారు. రాబోవు 2 నెలలలో ప్రత్యేకమైన ప్రణాళికలు తీసుకొని ఇక్కడికే వచ్చి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న సమస్యలపై అధికారులను, ప్రజా ప్రతినిధులను ఒకచోట చేర్చి నివేదికలు స్వీకరించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో తుమ్మిడిహెట్టి నుండి చేవెళ్ల వరకు 16 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 38 వేల 500 కోట్ల రూపాయలతో ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి అంచనా కొరకు టెండర్లు పిలవడం జరిగిందని, వ్యవసాయ భూములకు గోదావరి నీటి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రాంతంలోని అపారమైన సున్నపు గనులను వినియోగించుకుని సిమెంటు కర్మాగారాలను నెలకొల్పి స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్లు, ప్రభుత్వ వైద్య కళాశాలల ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం జరుగుతుందని, ఖమ్మంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరిట ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ మంజూరు చేసి పనులు ప్రారంభించామని, ఆదిలాబాద్ లో విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజు నుండి భర్తీ చేసేందుకు కృషి చేసి 61 వేల మంది నిరుద్యోగులకు ఎల్.బి. స్టేడియంలో ప్రజల సాక్షిగా నియామక పత్రాలను అందించడం జరిగిందని తెలిపారు. పారదర్శకంగా పరీక్షల నిర్వహించి 562 మంది గ్రూప్ 1 అధికారులను నియమించామని, గ్రూప్ 2లో 785 మందికి, పోలీస్, వైద్య శాఖ తో పాటు ఇతర శాఖలలో ఉద్యోగాలు కల్పించి తెలంగాణ పునర్నిర్మాణంలో యువతను భాగస్వామ్యులను చేయడం జరిగిందని తెలిపారు. రాబోవు రోజులలో మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటామని, తెలంగాణ యువత అధికారులుగా, ఉద్యోగులుగా తెలంగాణ పునర్నిర్మాణంలో పాలు పంచుకోవాలని తెలిపారు. తెలంగాణ ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించి 2 సంవత్సరాల కాలంలో 8 వేల 100 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల ఆడబిడ్డలను 1 వేయి బస్సులకు యజమానులను చేసామని, సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేశామని, పెట్రోల్ బంకుల నిర్వహణకు ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలలోని ఆడబిడ్డలను అన్ని వ్యాపార రంగాలలో ప్రోత్సహించి ఆర్థిక అభివృద్ధి సాధించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఆడబిడ్డలకు చీర సారె పెట్టే తెలంగాణ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ గ్రామీణ ప్రాంతాలలో 65 లక్షల మంది ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలను అందించడం జరిగిందని, మార్చి-2026 నెలలో మున్సిపాలిటీలలోని మహిళలకు అందించడం జరుగుతుందని తెలిపారు. కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేసేందుకు కృషి చేస్తామని, కుటుంబ మర్యాదను నిలబెట్టే విధంగా ఆడబిడ్డలను ఇంటి యజమానులను చేశామని తెలిపారు. దేశంలోనే వరి పంట మొదటి స్థానంలో తెలంగాణ రాష్ట్రం నిలబడిందని, రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తున్నామని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని తెలిపారు. చౌక ధరల దుకాణాల ద్వారా రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించడం జరుగుతుందని, రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మంది ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యంతో భోజనం చేస్తున్నారని తెలిపారు.

**జిల్లా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ**

పేదల పక్షపాతి అయిన ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. పేద విద్యార్థులు ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా నాణ్యమైన విద్యను అందించేందుకు 200 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా గత సంవత్సరం పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించడం జరిగిందని, ఈ సంవత్సరం జరిగిన నష్టంపై చర్యలు తీసుకుని రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైజింగ్ తెలంగాణ 2047 కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలోని ప్రజలందరి సమస్యల పరిష్కారానికి దూర దృష్టితో ప్రణాళిక రూపొందించి రాష్ట్రంలో లక్షలాది కోట్ల రూపాయల పెట్టుబడులతో పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ**

ఆదిలాబాద్ జిల్లాలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా సామాజిక, భౌగోళిక పరిస్థితుల దృష్ట్యా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.

**ఆదిలాబాద్ శాసనసభ్యులు మాట్లాడుతూ**

జిల్లాలో 700 ఎకరాలలో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు భూ సేకరణ జి. ఓ. జారీ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుతో జిల్లాలోని విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. పొలంబాట కార్యక్రమంలో భాగంగా 40 కోట్ల రూపాయలు మంజూరు చేసి ఆదిలాబాద్ నుండి కార్యక్రమాన్ని ప్రారంభించాలని, రైతులు తమ పొలాలకు వెళ్లే విధంగా సౌకర్యాలు కల్పించాలని కోరారు. 30 సంవత్సరాలుగా జిల్లాలో మూసి ఉన్న సిమెంట్ ఫ్యాక్టరీని నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం తెరవాలని, కోట్ చనాక ప్రాజెక్ట్ పనులు 95 శాతం పూర్తయ్యాయని, మిగిలిన భూసేకరణ పనులు పూర్తి చేస్తే దాదాపు 65 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని కొమురంభీం ఆదివాసీ కాలనీలో గుడిసెలలో నివసిస్తున్న 2 వేల కుటుంబాల వారికి పట్టాలు ఇవ్వాలని, జైనథ్ లోని లక్ష్మీనారాయణ ఆలయం, బేల మండలంలో సదల్పూర్ లో బైరాన్ దేవ్ శివుని ఆలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు జారీ చేయాలని, రైతులను ఆదుకోవాలని, జొన్న పంటను కొనుగోలు చేయాలని కోరారు.

సి ఎస్ ఆర్ నిధుల ద్వారా అదిలాబాద్ మున్సిపల్ పరిధిలో మెప్మా ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్, కలెక్టరేట్ భవన సమీపంలో విద్యుత్ సబ్ స్టేషన్, పోలీస్ గృహ సముదాయం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ అభివృద్ధి పనులకు శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం పట్టణ మహిళా సమాఖ్య - 160 స్వయం సహాయక సంఘాలకు 19 కోట్ల 69 లక్షల 33 వేల రూపాయల బ్యాంకు రుణం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ ప్రతినిధి పూర్ణ చందర్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తొలిదశలో 395 మంది సర్పంచ్‌లు ఏకగ్రీవం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. 189 మండలాల్లోని 4,236 పంచాయతీలు, 37,440 వార్డులకు మొదటి దశలో నిర్వహించే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల తుది వివరాలను ఎన్నికల సంఘం అధికారులు గురువారం వెల్లడించారు. అత్యధికంగా వికారాబాద్‌లో 39, ఆ తర్వాత ఆదిలాబాద్‌లో 33, నిజామాబాద్‌లో 29 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. అత్యల్పంగా హన్మకొండ, జగిత్యాల, పెద్దపల్లిలో 4 చొప్పున, ఆ తర్వాత వనపర్తిలో 5 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయని ఎన్నికల సంఘం తెలిపింది. వార్డుల వారీగా మొదటి దశలో మొత్తం 37,440 వార్డుల్లో 9,331 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. అత్యధికంగా ఆదిలాబాద్‌లో 953, ఆ తర్వాత వికారాబాద్‌లో 652, కొమురం భీం అసీఫాబాద్‌లో 576, అత్యల్పంగా జోగులాంబ గద్వాలలో 79, ఆ తర్వాత వనపర్తిలో 104, సంగారెడ్డిలో 113 వార్డులు ఏకగ్రీవమై నట్టు ఎన్నికల సంఘం పేర్కొంది. మొదటి దశలో మొత్తం 4,236 పంచాయతీల్లో 395 ఏకగ్రీవం కాగా 3,836 గ్రామాల్లో ఎన్నికలు జరగనున్నాయి.



తుది లెక్కల ప్రకారం 8,095 మంది సర్పంచ్ పదవికి వేసిన నామినేషన్లను ఉ ప సంహరించుకోగా, 13,127 మంది అభ్యర్థులు బరిలో మిగిలారు. అలాగే మొత్తం 37,440 వార్డుల్లో 9,626 మంది నామినేషన్లను ఉపసంహరించుకోగా 67,893 బరిలో నిలిచారు. సర్పంచ్ పదవి కోసం ఒక్కో స్థానానికి ముగ్గురు చొప్పున, వార్డులకు ఒక్కో స్థానానికి ఇద్దరు చొప్పున సగటున పోటీలో ఉన్నారు. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితాను ప్రకటించి ఆల్ఫాబెటికల్ వారీగా ఎన్నికల గుర్తులను కేటాయించారు. ఇద్దరు ఒకే పేరుతో ఉంటే ఇంటి పేరు, వృత్తిని పరిగణనలోకి తీసుకుని రిటర్నింగ్ అధికారి గుర్తును కేటాయించారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ నిర్వహించి అదే రోజున మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటించనున్నారు. నేటితో రెండో విడుత నామినేషన్ల అప్పీళ్లతో పాటు మూడో విడుత నామినేషన్లకు గడువు ముగియనుంది.

5గ్రామాలు, 149 వార్డులు.. ఎన్నికలకు దూరం ఒక్క నామినేషన్ దాఖలు కాని వైనం


రాష్ట్రంలో తొలి దశలో ఎన్నికలు జరుగుతున్న 4,236 పంచాయతీల్లో 5 గ్రామాలు ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. మంచిర్యాల జిల్లాలో 3, ఆసీఫాబాద్, నిర్మల్ జిల్లాలో ఒక్కో గ్రామంలో పోటీకి అభ్యర్థులెవరూ ముందుకు రాలేదు. అలాగే 37,440 వార్డులకు గాను 149 వార్డులో కూడా ఎవరూ పోటీకి ఆసక్తి చూపక పోవడంతో ఒక్క నామినేషన్ దాఖలు కాలేదని ఈసీ తెలిపింది. అత్యధికంగా కుమురంభీం ఆసీపాబాద్ జిల్లాలో 41 వార్డుల్లో, ఆ తర్వాత మంచిర్యాల జిల్లాలో34 వార్డుల్లో నామినేషన్ వేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు.

# పంచాయతీ రిజర్వేషన్లలో జోక్యం చేసుకోలేం : హైకోర్టు




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్ల వ్యవహారంలో దాఖలైన ఆరు పిటిషన్‌లపై విచారించిన హైకోర్టు గురువారం తీర్పును వెలువరించింది. పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లలో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది. చట్టప్రకారం ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేమని తెలిపింది. ఎస్సీ, ఎస్టీ జనాభా లేని చోట కూడా ఆయా కులాలకు వార్డుమెంబర్లు, సర్పంచి రిజర్వేషన్లు కేటాయించారని పిటిషనర్లు కోర్టు దృష్టికి తెచ్చారు. 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచ్ రిజర్వేషన్లు కేటాయించటం వల్ల తప్పులు దొర్లాయని తెలిపారు. రిజర్వేషన్లు కేటాయించిన చోట సంబంధిత కులానికి చెందిన వ్యక్తులు లేకపోతే ఎన్నికలు నిర్వహించబోమని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. ఎస్ఈసీ వాదనను రికార్డు చేసుకున్న హైకోర్టు.. పిటిషన్లపై విచారణ ముగించింది.

## గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు.



వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గురువారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో హైద్రాబాదు నుండి ఆమె వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని, ఉపసర్పంచ్ ఎన్నికల ఎన్నిక పారదర్శంగా జరపాలన్నారు. ఇప్పటివరకు పూర్తి చేసిన నామినేషన్ల ప్రక్రియ, ఏకగ్రీవమైన సర్పంచ్, వార్డు సభ్యుల వివరాలను జిల్లాల వారీగా కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు అందరికీ శిక్షణను పూర్తి చేయాలని చెప్పారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులందరూ పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, ఆర్వో స్టేజ్ 2 జోనల్ అధికారులు వెంటనే పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రోడ్డు మార్గాలను పరిశీలించాలని వివరించారు. నిర్దేశించిన జాబితా ప్రకారం పోలింగ్ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉన్నాయో లేదో చూడాలని చెప్పారు. సిబ్బంది, ఎన్నికల సామాగ్రి తరలింపునకు అనువైన వాహనాలను వెంటనే సమకూర్చాలని తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అబ్జర్వర్ టి. వెంకన్న, ఎల్. విజయ, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి . మీరుణం తీర్చుకుంటా,

### ఎడ్ బిడ్ గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా సర్పంచ్ అభ్యర్థి బెజ్జంకి సాయ రెడ్డి,.......



వార్డు సభ్యులతో కలిసి నామినేషన్ వేసిన సర్పంచ్ అభ్యర్థి బెజ్జంకి సాయ రెడ్డి,

నిర్మల్ జిల్లా ముధోల్ డిసెంబర్ 4 అమృత్ తెలంగాణ గురువారం ఎడ్ బిడ్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బెజ్జంకి సాయ రెడ్డి , మాట్లాడుతూ ఎడ్ బిడ్ గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారిని తన గుండెల్లో పెట్టుకొని వారికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని ప్రజలను చైతన్య పరుస్తూ గ్రామ అభివృద్ధికీ కృషి చేస్తానని కష్టసుఖాలకు ముందు ఉంటున్నానని నన్ను ఈ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఆదరించి సర్పంచ్ గా నన్ను మరియు వార్డు సభ్యులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బెజ్జంకి ముత్యంరెడ్డి, ముధోల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, మోడం సాయన్న, మరియు గ్రామ పెద్దలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాలు కార్యక్రమంలో పాల్గొనడానికి ఆదిలాబాదు పట్టణానికి చేరుకున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





సమావేశానికి హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి స్వాగతం పలికిన స్థానిక శాసన సభ్యులు పాయాల్ శంకర్, రాష్ట్రమంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకటస్వామి, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, ఎం పి నగేష్, ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు పటేల్, గడ్డం వినోద్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు. రూ.260.45 కోట్లతో ఆదిలాబాదు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు.

శంఖుస్థాపన వివరాలు

రూ.18.70 కోట్లతో ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 49 వార్డుల సమగ్ర అభివృద్ధి కోసం శంకుస్థాపన.

రూ.1.75 కోట్ల పెట్టుబడితో ఇందిరా మహిళా శక్తి క్రింద స్వయం సహాయక మహిళా సంఘాలతో పెట్రోల్ బంక్ స్థాపనకు శంకుస్థాపన.

రూ.19.69 కోట్లుతో 160 స్వయం సహాయక సంఘాలకు రుణాల మంజూరు.

రూ.200 కోట్లతో పట్టణ పరిధిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ (YIIRS) కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన.

2 కోట్లతో మహాలక్ష్మి వాడ మరియు విద్యానగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అదనపు గదుల నిర్మణం, ఆధునికీకరణ కు శంకుస్థాపన.

పట్టణ భద్రతను మరింత బలోపేతం చేసి, శాంతి-భద్రతల పరిరక్షణను అత్యున్నత స్థాయిలో కొనసాగించేందుకు తెలంగాణ ప్రభుత్వం సంకల్పబద్ధంగా పలు నిర్ణయాలు తీసుకుంది. ఆదిలాబాద్ పట్టణంలోని సంజయ్ నగర్ ప్రాంతంలో రూ.11.93 కోట్లతో 18 పోలీస్ క్వార్టర్స్, 2.6 కోట్లుతో 3 ఇంటెలిజెన్స్ విభాగం క్వార్టర్స్, 2 కోట్లతో భరోసా కేంద్రం ప్రారంభ కార్యక్రమం.పట్టణ అభివృద్ధికి, పరిశ్రమల పురోగతికి, ప్రజల దైనందిన జీవన విధానానికి అత్యంత కీలకమైన అంశం స్థిరమైన మరియు నిరంతర విద్యుత్ సరఫరా. ఈ క్రమంలో ఆదిలాబాద్ ఆపరేషన్ సర్కిల్ పరిధిలో ఉన్న రూ. 231.24 లక్షల నిధులతో కొత్త కలెక్టరేట్ సమీపం వద్ద TGNPDCL ద్వారా 33/11 KV సబ్‌స్టేషన్ నిర్మాణానికి శంఖు స్థాపన.

## బాధిత కుటుంబానికి మోహన్ రావు ప్రజా ట్రస్ట్ చేయూత..



నవీన్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రజా ట్రస్టు చైర్మన్ మోహన్ రావు పటేల్

నిర్మల్ జిల్లా ముధోల్ డిసెంబర్ 4 అమృత్ తెలంగాణ ముధోల్ మండలానికి చెందిన గడ్డం నవీన్, యొక్క ఇల్లు కరెంటు షాక్ వల్ల పూర్తిగా కాలిపోవడం జరిగిందిలి . గడ్డం నవీన్, కుటుంబం నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ భోంస్లే మోహన్ రావు పాటిల్, వెళ్లి వారికీ జరిగిన సంఘటన గురించి తెలుసుకొని ట్రస్ట్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులకు చైర్మన్ భోస్లే మోహన్రావు పాటిల్, ఆర్థిక సాయంతో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు ఆయన మాట్లాడుతూ అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఎల్లపుడు మా ట్రస్ట్ సహాయం చేయడం లో ముందు ఉంట్టది అని భరోసా కల్పిస్తూ,వీరితో పాటు మాజీ ఎంపీపీ సుభాష్ పాటిల్, అడ్వకేట్ సోమేశ్,, సంగోల్లా పోతన్న, సాయినాథ్,దేవోజీ భూమేష్, గ్రామస్థులు పాల్గొనడం జరిగింది

## నల్గొండ బత్తాయి రైతుకు అరుదైన గౌరవం



నల్గొండ: అమృత్ తెలంగాణ:మాడుగులపల్లి మండలం అవంగపురం గ్రామానికి చెందిన బత్తాయి రైతు కే.చంద్రారెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. ది ఏషియన్ పి జి పి ఆర్ సొసైటీమహాకిసాన్‌మేళా డిసెంబర్ 3, 4 తేదీలలో.. రంగారెడ్డి జిల్లా నందిగామ మండల్ కన్హా శాంతి వనం కేంద్రంగా అవార్డు ప్రదానోత్సవం నిర్వహించారు.ఈ సంధ్భంగా ఆసియన్ పీజీపీర్ సొసైటీ చైర్మన్ ప్రొఫెసర్ ఎమ్మెస్ రెడ్డి, తెలంగాణ ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డి చేతుల మీదుగా ఆదర్శ రైతు అవార్డును అన్నదాత కే చంద్ర రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగామాట్లాడుతూ నేడు రైతుని గుర్తించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. కానీ రైతు పండించిన పంటకి సరైనగిట్టుబాటుధరవచ్చినరోజేసరైన గుర్తింపు అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ డి రాజిరెడ్డి విసి ఉద్యాన విశ్వవిద్యాలయం తెలంగాణ, డాక్టర్ రాజారెడ్డి డీన్ మల్లారెడ్డి అగ్రికల్చర్ యూనివర్సిటీ డాక్టర్ కే గోపాల్ విసి డాక్టర్ వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో ఎన్నికల నియామావళి ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలి

### స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహణ. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 04: జిల్లా గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది నిర్వహించవలసిన విధులు విధానాల పై జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఎస్పి సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయితి ఎన్నికలు మూడు విడుతాలలో జరిగే ఎన్నికలు పూర్తి స్థాయి పటిష్ట భద్రత ఏర్పాట్లతో ప్రశాంత వాతవరణంలో,నిర్వహిద్దామని , ఎన్నికల నిర్వహణలో ఇప్పటికే అనుభవం ఉన్న ,అధికారులు,సిబ్బంది నూతనంగా డిప్లాయ్ అయిన సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఎన్నికల, నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే వారిపట్ల కటినంగా వ్యవహరిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలుచేస్తూ,అక్రమ,మద్యం,నగదు, ఉచితల పంపిణీపై నిఘా ఉంచుతూ,ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సర్ప్రైజ్ వెహికల్ చెకింగ్ నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్క అధికారికి తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న పోలింగ్ లొకేషన్లు, పోలింగ్ కేంద్రాలు, రూట్ మొబైల్ గురించి పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ చేస్తూ ఎన్నికల నియమావళి విరుద్ధంగా ఓటర్లను ప్రలోభపరిచేలా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపట్ల,కఠినంగా,వ్యవహరించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్త చర్యల గురించి, పట్టిష్టమైన బందోబస్తు, పై తగు సూచనలు సలహాలు చేశారు. ఎన్నికల సందర్భంగా గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నెరస్థులతో పాటు, ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడేవారు,రౌడి షీటర్స్ పై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఉంచి,అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు.ఎన్నికల అనంతరం నిర్వహించే విజయోత్సవ ర్యాలీలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచి ,ప్రజా శాంతి భద్రతలకు భంగం,కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

సోషల్ మీడియాపై నిఘా మరింత నిఘా

గ్రామపంచాయితి ఎన్నికల సందర్బంగా జిల్లలో సోషల్ మీడియా పై నిఘా ఉంచాలని విద్వేషాలు రేచ్చగొట్టేల , ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు పోస్ట్ చేసిన,షేర్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్ లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి ఐపిఎస్, డిఎస్పీలు వెంకటరమణ , రఘు చందర్ రాములు, SB,DCRB ,IT CORE,ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ లు,సి.ఐ లు, ఎస్. ఐ లు పాల్గొన్నారు.ఎస్.ఐ లు పాల్గొన్నారు.

## జంగావ్ జీపీ సర్పంచ్, వార్డు సభ్యులు ఏకగ్రీవం



కుభీర్ :అమృత్ తెలంగాణ: మండలంలోని జంగావ్ గ్రామ పంచాయతి నీ ఎకగ్రీవంగా గ్రామస్తులు అందరు కలసి సర్పంచ్, వార్డ్ సభ్యులను ఎకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ గ్రామ పంచాయతీ గతంలో కూడా ముస్లిం వ్యక్తి అయినా ముజహిద్ ఖాన్ ను ఎన్నుకొని ఐదు సంవత్సరాలు పూర్తి అయినా తరవాత మళ్ళీ సర్పంచ్ ఎన్నికలు నిర్వహించగా కుభీర్ మండలానికి మూడో దశ ఎన్నికలు నిర్వహించగా బుధువారం నుంచి నామినేషన్ పక్రియ ప్రారంభం కాగా మళ్ళీ గ్రామస్తులందరు కలసి ఒక నిర్ణయం తీసుకోని గ్రామంలో చదువుకున్న మహిళా ను సర్పంచ్ మనకుర్ నవనీత ను ఎకగ్రీవంగా ఎన్నుకొని ఉప సర్పంచ్ గా మహాగం రాజేశ్వర్ తో పాటు వార్డ్ సభ్యులను ఎకగ్రీవంగా ఎన్నుకొని గ్రామ అభివృద్ధి కి కృషి చేస్తానని అన్నారు.

# వేంపేట్ సర్పంచ్ అభ్యర్థి వినూత్న ప్రచారం.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి రూరల్ 04: వేంపేట్ గ్రామంలోని సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న గోరుమంతుల ప్రవీణ్ కుమార్ ఒక్కడే ఇంటింటికి వెళ్తూ ఎంత మంది పోటీ చేసినా, అందులో ఎవరు గ్రామంలో ప్రతిరోజూ అందుబాటులో ఎవరు ఉంటారో,గర్వం లేకుండా అందరితో వినయంగా మాట్లాడతారో, రేపు గెలిచిన తర్వాత గ్రామ పంచాయతీ కి వెళ్తే అందరికి ఎవరు రెస్పెక్ట్ ఇస్తారో,అందరిలో ఎవరు మంచివారో, ఆపద ఉంది అంటే ఎవరు తక్షణమే స్పందించి వెంటనే వచ్చి సమస్యను పరిస్కారం చేస్తారో,పరిపాలన అనుభవం ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తారో బాగా అలోచించి పైన చెప్పిన వాటన్నింటికి ఎవరు అర్హులో నిర్ణయించి వారికీ మాత్రమే ఓటు వెయ్యండి అని ప్రచారం చేస్తున్నారు.

# సీనియర్ జర్నలిస్టు బూరం సంజీవ్ కు డాక్టరేట్ అవార్డు.



అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 04: మెట్ పల్లి డిసెంబర్ 04: ఇబ్రహీంపట్నం మండలం గోదూరు గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ బూరం సంజీవ్ కు టొలాసో మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు గురువారం ప్రకటించింది. బూరం సంజీవ్ గత కొన్ని సంవత్సరాలుగా జర్నలిస్టుగా పనిచేస్తూ వివిధ కథనాలు ప్రచురిస్తూ అనేక సమస్యల పట్ల స్పందించినందుకు బూరం సంజీవ్ కు జర్నలిస్టు విభాగంలో డాక్టరేట్ అవార్డు ప్రకటించినట్లు గురువారం పత్రికా ప్రకటనలు తెలిపారు. ఈ అవార్డును మహారాష్ట్ర ఔరంగాబాద్ లో ఈనెల 14వ తేదీన యూనివర్సిటీ అధికారులు అందించనున్నారు తనకు అవార్డు రావడానికి సహకరించిన రాష్ట్ర కోఆర్డినేటర్ కాయితిశంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల బూరం సంజీవ్ ను పాత్రికేయులు వివిధ సంఘాల నాయకులు తదితరులు అభినందించారు.

# చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ



అచ్చంపేట :అమృత్ తెలంగాణ: గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేయాలనే లక్ష్యంతో అమ్రాబాద్ మండలం పరిధిలో గల మున్ననూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ (ఇంటర్ స్టేట్ బార్డర్ చెక్‌పోస్ట్) ను గురువారం జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ తనిఖీ చేశారు. అనంతరం చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలకు సంబంధించిన రిజిస్టర్‌లను పరిశీలించారు. ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు,మద్యం, ఇతర నిషేధిత వస్తువుల రవాణా అయ్యే అవకాశం ఉంటుందని, ప్రతీ వాహనం వ్యక్తిని తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు వంటి వాటి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

# అభివృద్ధి చేసి చూపిస్తా.. ఆశీర్వదించండి



యాదగిరిగుట్ట :అమృత్ తెలంగాణ: మల్లాపురం గ్రామ ప్రజలు అందరూ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కర్రే వీరయ్య అన్నారు. గురువారం, యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలోని వీధుల్లో ఇంటింటికి తిరుగుతూ గ్రామ నాయకులు కార్యకర్తలతో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఆపదలో ఆదుకుంటూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ సమస్యలను పరిష్కారం చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దోళ్ల ఐలయ్య, ఒగ్గు జంగయ్య, కర్రే గణేష్, కర్రె రాములు, శిఖ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయం



జన్నారం : అమృత్ తెలంగాణ: స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని డీసీసీ నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. జన్నారం మండల కేంద్రంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ వొజ్జల లచ్చన్న,గ్రామ నాయకులు చేటుపల్లి లచ్చన్న, గాజుల రమేష్, గడ్డం మల్లయ్య, మద్ద శేఖర్, కటకం సత్తన, హస్తం పార్టీలో చేరగా వెడ్మ బొజ్జు పటేల్ కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

# రంగారెడ్డి కలెక్టరేట్ లో ఏసీబీ దాడుల కలకలం




ఇబ్రహీంపట్నం :అమృత్ తెలంగాణ: రంగారెడ్డి జిల్లా ఏడీ సర్వేయర్ శ్రీనివాస్ పై అవినీతి ఆరోపణలు, ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు ఫిర్యాదు నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారులకు సోదాలు నిర్వహిస్తున్నారు. ఏక కాలంలో ఆరు ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. దాంతో కలెక్టరేట్లో ఒకసారి కలకలం చెలరేగింది. క్షేత్ర స్థాయి అధికారులు మొదలుకొని, ఐఏఎస్ అధికారుల కొరకు పట్టుపడుతుండటంతో తీవ్ర విమర్శలు పెట్టమవుతున్నాయి. ఏడీ సర్వే శ్రీనివాస్ పై రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని ల్యాండ్ సర్వే కార్యాలయంలో సోదాలు కొనసాగుతుండగా గచ్చిబౌలిలోని మైత్రి హోమ్స్, ఆయన ఇంటిపై సోదాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ , రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నారు. ల్యాండ్ రికార్డ్స్ ఈడిగా పెద్ద ఎత్తున అక్రమాస్తులు సంపాదించినట్లు ఆయనపై ఆరోపణలున్నాయి.

మహబూబ్ నగర్ లో ఒక రైస్ మిల్లును కూడా ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. పలుచోట్ల షెల్ కంపెనీల పేరుతో వ్యాపారాలు చేస్తున్నట్లు ఫిర్యాదులున్నాయి. ఈ నేపథ్యంలోనే రంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంతో పాటు రాయ్ దుర్గ, మై హోమ్ బుజాలో సోదాలు కొనసాగుతున్నాయి. రంగారెడ్డి కలెక్టర్ లో ఏసీబీ దాడులు కొనసాగడం ఇది రెండవసారి. 2024 ఆగస్టు మాసంలో అడిషనల్ కలెక్టర్ భూపాల్ రెడ్డి పై సైతం ఏసీబీ దాడులు కొనసాగాయి. రూ.8 లక్షల లంచం తీసుకుంటూ ఆయన పట్టు బడిన విషయం తెలిసింది.

నేడు అక్రమ ఆస్తుల ఫిర్యాదు నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఎడి సర్వేయర్ శ్రీనివాస్ పై సోదాలు నిర్వహిస్తున్నారు. ఆయనకు సంబంధించిన అక్రమ ఆస్తులున్నాయన్న ఆరోపణలతో ఆరు ప్రాంతాల్లో ఏక కాలంలో దాడులు కొనసాగుతున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రాజ్యాంగ విలువలను తుంగలో తొక్కుతున్న కార్పొరేట్ శక్తులు

రాజన్న సిరిసిల్ల : అమృత్ తెలంగాణ: రాజ్యాంగ విలువలు తుంగలో తొక్కుతూ కార్పొరేట్ శక్తులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుకూలంగా పనిచేస్తుందని సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సిరిసిల్ల సిపిఐ పార్టీ భవన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వానికి ప్రజాదనాన్ని సైతం అప్పగిస్తున్నారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు నిజాయితీగా ఉండి, స్థానికంగా వుంటూ ప్రజలకు సేవ చేసే వారినే గెలిపించాలని, నిజాయితీ, ప్రజల కోసం ఆలోచన చేసే వారినే గెలిపించే బాధ్యత ప్రజలపై ఉందని అన్నారు. ఆదివాశిలను లొంగిపోండి లేదా చంపుతామనే రీతిలో కేంద్ర ప్రభుత్వం వ్యవహారిస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ ముఖ్యమంత్రి తెలంగాణ ను కించపరిచే విదంగా మాట్లాడడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద. సుదర్శన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి రాములు, కౌన్సిల్ సభ్యులు వడ్డెపెల్లి లక్ష్మన్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కండువాలతోనే ప్రచారం చేయండి: ప్రభుత్వ విప్ బీర్ల



బొమ్మలరామారం:అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను గ్రామాలలో గళ్ళ గురించి చెప్పాలని డిసిసి అధ్యక్షులు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం మండలంలోని మేడిపల్లి, మైలారం,పెద్ద పర్వతాపూర్,చౌదర్ పల్లి,యావపూర్ తండా, మాచనపల్లి,మర్యాల,బొమ్మలరామారం, తదితర గ్రామాలలో మొదటి విడత గ్రామపంచాయతీ సర్పంచ్ పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పలు గ్రామాలలో వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, రైతులకు భీమ, ఇందిరమ్మ ఇల్లు, మహిళా సంఘాల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్టు వివరించారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కండువాలతో గుండెలనిండా ధైర్యంతో గ్రామంలోని ప్రచారం చేయాలన్నారు.వాటికి పూర్వవైభగం తెచ్చాలా ప్రతి కార్యకర్త పరిచేయాలని సూచించారు.ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,ప్రజా సంక్షేమం,సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ప్రభావంతో ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులు అవుతున్నారని, ప్రతి ఒక్కరికీ పార్టీ ఎల్లపుడు అండగా ఉంటుందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే పథకాలకు ఆకర్షితులైన వారికి పార్టీ తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. పార్టీలోకి ఎవరైనా రావచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కృషి, పట్టుదలతో విద్యార్థులు విద్యపై పట్టు సాధించాలి: కలెక్టర్



ఆలేరు : అమృత్ తెలంగాణ: కృషి పట్టుదలతో విద్యార్థుల విద్యపై పాటు సాధించాలని, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు విద్యార్థులకు సూచించారు. ఆలేరు పట్టణంలో గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో సెల్ఫ్ డిఫెన్స్ ప్రోగ్రామ్ ను పర్యవేక్షించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులతో కలిసి మాట్లాడారు. విద్యార్థులకు విద్య ఇతర అంశాల గురించి వివరించారు. ఉత్తీర్ణత శాతం నూటికి నూరు శాతం తీసుకొని రావాలని, విద్య పై పట్టు సాధించడం ద్వారానే, మీ జీవితాల్లో వెలుగును మేము చవి చూడాలని విద్యార్థులకు తెలియజేశారు. ఆహార విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణను పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో తహసిల్దారు, వి.ఆంజనేయులు, ఆర్ ఐ పూర్ణచంద్రరావు, జోనల్ ఆఫీసర్, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికలు శాంతియుతంగా జరగాలి: సీఐ సిహెచ్. గంగాధర్



కడ్తాల్ :అమృత్ తెలంగాణ: కడ్తాల్ మండలం కర్కల్ పహాడ్ శ్రీశైలం ప్రధాన రహదారి పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో భద్రతా చర్యలను కఠినతరం చేస్తున్నట్టు సీఐ సిహెచ్ గంగాధర్ తెలిపారు. ఎన్నికలు సమరస్యతతో, శాంతియుతవాతావరణంలో జరగాలని ప్రతి ఒక్కరూ కర్తవ్య బద్ధంగా వ్యవహరించాలని ఆయన ప్రజలకు సూచించారు. సీఐ గంగాధర్ బృందంతో కలిసి కిరాణా షాపులు, హొటళు ,రోడ్డు పక్కనున్న అన్ని జన సమూహాలను ప్రత్యక్షంగా సందర్శించి తనిఖీలు నిర్వహించారు.ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరగకుండా ముందస్తు చర్యల భాగంగాఈ తనిఖీలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ప్రత్యేకంగా సోషల్ మీడియా ద్వారా ఇతరులను కించపరిచేలా, వర్గాల మధ్య విభేదాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరిస్తూ, అలాంటి వారి మీద కేసులు నమోదు చేసి వెంటనే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎన్నికల ప్రక్రియ సాఫీగా సాగేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు

పూర్తి చేసుకున్నారని, శాంతి భద్రతలు భంగం కలిగించే ప్రయత్నాలు ఎవరిచేత జరిగినా సహించబోమని సిఐ గంగాధర్ తెలిపారు. ప్రజలు, వ్యాపార వర్గాలు, యువత అందరూ సహకరించి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రశేఖర్ పోలీస్ వారి బృందం స్థానికులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి నాగరాజు గౌడ్

మర్రిగూడ: అమృత్ తెలంగాణ: మండలంలోని వట్టిపల్లి గ్రామపంచాయితీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసిన కొంపల్లి నాగరాజు గౌడ్ గురువారం హైదరాబాదులోని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నివాసంలో గులాబీ కండువా కప్పుకొని బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నాగరాజు గౌడ్ ను వట్టిపల్లి గ్రామపంచాయితీ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ పందుల యాదయ్య గౌడ్,యువ నాయకులు మల్గిరెడ్డి గోవర్ధన్ రెడ్డి,నాయకులు దేరెడ్డి యాదగిరి రెడ్డి,అయ్యన్న,తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారమే ఒక ప్రభంజనంలా దూసుకెళ్తున్న సీతారాం



గోవిందరావుపేట:అమృత్ తెలంగాణ: మండలంలోని లక్నవరం పంచాయతీలో ప్రచారమే ఒక ప్రభంజనంలా బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి సీతారాం నాయక్ దూసుకెళ్తున్నారు. గురువారం దుంపెల్లి గూడెం గ్రామంలో మాజి వైస్ ఎంపీపీ పిఎసిఎస్ డైరెక్టర్ సూది రెడ్డి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సీతారాం నాయకునీ గెలిపించాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి సీతారాం నాయక్ మాట్లాడుతూ కొత్తగా నిలబడిన తనకు ఒక్క అవకాశం ఇచ్చి చూడండి గతానికి ప్రస్తుతానికి తేడా చూపిస్తాను అని అన్నారు. ఇతరుల మాదిరిగా ప్రతిసారి తనకే కావాలని అధికార దాహం పదవి వ్యామోహం ఆర్థికంగా సంపాదించుకుని ఎదగాలన్న ఆకాంక్ష తనకు లేదని, గ్రామ అభివృద్ధి మాత్రమే తన ముందున్న లక్ష్యమని అన్నారు. అవకాశం కల్పిస్తే అహర్నిశలు గ్రామాభివృద్ధి ప్రధాన అంశంగా కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను అన్నారు. ఒకే ఒక్కసారి ఆశీర్వదించి అవకాశం ఇవ్వండి మార్పు చూపిస్తాను. అన్నారు. ఏదో ఒక రోజున గ్రామంలో మార్పు అనివార్యం. ఈ ఎన్నికల సందర్భంలో ఆ మార్పు జరగాలనీ గ్రామానికి కొత్తదనం రావాలని నూతన అభివృద్ధి కావాలని ఆశిస్తున్నాను. మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి గ్రామ నూతన సర్పంచిగా గెలిపించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు



మల్హర్ రావు :అమృత్ తెలంగాణ: వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్ రావు,ప్రొబేషన్ వి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు ప్రోహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని దుబ్బపేట,అడ్వాలపల్లి, గాదాంపల్లి గ్రామాల్లో నాటు సారాయి తయారీ స్థావారాలపై దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో వారిపై 3 కేసులు నమోదు చేసి,15 లీటర్ల నాటు సారాయి, 20 కేజీల చక్కరను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం 700 లీటర్ల చక్కర పాకాన్ని ధ్వంసం చేసినట్టు తెలిపారు. నాటు సారాయి తయారు చేసిన, కలిగి వున్నా, రవాణా చేసినా, అమ్మినా చట్ట రీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సజ్ ఇన్స్పెక్టర్ కిష్టయ్య,కాన్స్టేబుల్ రాంచందర్,వెంకటరాజు,విమల పాల్గొన్నారు.

## ఉంగరం గుర్తు వైపు చూస్తున్న యువత

అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలో యువత కొత్త తరం వైపు మార్పు కొరకు ఉంగరం గుర్తు వైపు చూస్తున్నారని బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి మెరిట్ కిరణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పలు వార్డులలో కిరణ్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ ప్రధానంగా యువత మార్పును కోరుకుంటున్నారని అన్నారు. అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేసే పరిపాలన కావాలని కోరుకుంటున్నారని అన్నారు. ఈ ప్రచారంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్ పాల్గొని మాట్లాడుతూ పోరిక రవి కిరణ్ గోవిందరావుపేట గ్రామ అభివృద్ధి కోసం ముందుకు వచ్చారని అన్నారు.మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల కంటే ఎక్కువ సంఖ్యలో రెట్టింపు స్థాయిలో కిరణ్ పాఠశాలలో విద్యార్థులు చదువుతూ ఉన్నారు అంటే విద్యాభివృద్ధిలో కిరణ్ పాత్ర ఏంటి అనేది మండల వ్యాప్తంగా అందరికీ తెలుసని అన్నారు. అంత క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పుతున్న వ్యక్తి సర్పంచిగా వస్తే ఆ గ్రామాభివృద్ధి ఎంత వేగంగా జరుగుతుంది అనేది ప్రజలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారని అన్నారు. గ్రామ




అభివృద్ధిలో కిరణ్ మార్క్ తప్పకుండా చూపిస్తారని అందుకు మీ ఆశీస్సులు కావాలని అన్నారు. ఉంగరం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి: భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్



మల్హర్ రావు :అమృత్ తెలంగాణ: పంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా ప్రజలు సహకరించాలని భూపాలపల్లి ఎస్పీ సంకీర్త్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు మూడవ విడత జరుగుతున్న నేపథ్యంలో గురువారం మండలంలోని కొయ్యూరులో గల నామినేషన్ సెంటర్ నీ విసిట్ చేసి బందోబస్త్ ఏర్పాట్లు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలు తమ ఓటు హక్కుని సద్వినియోగం చేసుకోవాలని, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వెర్టికల్ డిఎస్పీ నారాయణ్ నాయక్,కొయ్యుర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ పాల్గొన్నారు.

## కెల్విన్ క్లెయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ



కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా షైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

## మడత పడిన నడుముతో దేవియాని గ్లామర్ ట్రీట్

ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఇన్‌స్టాగ్రామ్‌లో సోషల్ మీడియా యాక్టివిటీతో ఎప్పుడూ ఫోకస్‌లో ఉండే నార్త్ బ్యూటీ దేవియాని శర్మ తాజాగా షేర్ చేసిన గ్లామర్ ఫొటోలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఆమె ఫాలోవర్లకు అందించిన ఈ లుక్‌కు నెటిజన్లు ఫిదా అయిపోయారు. ఎర్ర రంగు బ్లౌజ్, ఆకుపచ్చ చీరతో సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన దేవియాని తన గ్లామర్ లుక్‌తో ఫోటోషూట్‌కి కొత్త డెఫినిషన్ ఇచ్చింది. ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఫొటోలు చూసిన నెటిజన్లు 'ఫైర్' కామెంట్లతో ఫుల్ ట్రెండ్‌లోకి తీసుకొస్తున్నారు. దేవియాని శర్మ మొదటగా యూట్యూబ్ వెబ్ సిరీస్‌లతో వెలుగులోకి వచ్చారు. 'సేవ్ ది టైగర్స్', 'షైతాన్', వంటి వెబ్ కంటెంట్ ప్రాజెక్టుల్లో ఆమె నటనకు మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా సైతాన్ సిరీస్‌లో ఆమె పోషించిన ఇంటెన్స్ క్యారెక్టర్‌కు సంబంధించిన లుక్స్, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దేవియాని ఏ పాత్రలోనైనా ఒదిగిపోయే నైపుణ్యం ఉండటంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. వెబ్ సిరీస్‌లతో పాటు సినిమాలపై కూడా ఫోకస్ పెడుతున్న దేవియాని త్వరలో టాలీవుడ్‌లో ఒక మంచి పాత్రతో




[illegible] గ్లామర్ రోల్స్‌తో పాటు పెర్ఫార్మెన్స్‌ను హైలైట్ చేసే పాత్రలపై ఆసక్తి ఉంది. ఈ మధ్య వచ్చిన ఓ ఫోటోషూట్‌లో కూడా ఆమె స్టన్నింగ్‌గా కనిపించడం చూస్తే, స్టార్ ఇమేజ్ కోసం ఎలా ప్లాన్ చేసుకుంటున్నదో అర్థమవుతోంది. ఇటీవల ఆమె పుట్టినరోజు సందర్భంగా చాలా సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియాలో విషెస్ చెబుతుండగా, ఆమె పోస్ట్ చేసిన స్టైలిష్ లుక్స్‌కి హృదయాలే పెట్టేశారు. దేవియాని సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే బ్యూటీ. ఇన్‌స్టా రీల్స్, ట్రెండింగ్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటూ కెరీర్ పరంగానూ ముందుకు సాగుతోంది.

## ఆలయంలో జరిగే ప్రోగ్రాంకు వచ్చి స్పృహ తప్పిన హీరో విశాల్

తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే. తమిళ సినీ నటుడు విశాల్ అనారోగ్యానికి గురయ్యారు. దేవాలయంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. ఉన్నట్లుండి ఒక్కసారిగా వేదికపై స్పృహ తప్పి పడిపోవటంతో కలకలం రేగింది. ఆ వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. ఇటీవల కాలంలో ఆయన ఆరోగ్యంపై పలు వార్తలు వస్తున్న వేళ.. తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే.. తమిళనాడులోని విల్లుపురం జిల్లాలోని కూవాగంలోని కూత్తాండవర్ ఆలయంలో చిత్తిరై వేడుకల్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి ట్రాన్స్ జెండర్లకు మిస్ కూవాగం 2025 పోటీల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో విశాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం జరుగుతుండగా ఒక్కసారిగా విశాల్ స్పృహ తప్పి పడిపోయారు. దీంతో అక్కడి వారిలో ఆందోళన నెలకొంది. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. అయితే.. ఆయన ఆహారం తినకపోవటం వల్లే నీరసానికి గురై.. స్పృహ తప్పినట్లుగా తెలుస్తోంది. అక్కడే ఉన్న తమిళనాడు మాజీ మంత్రి పొన్ముడి ఆయన్ను ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేశారు. దీంతో విశాల్ కోలుకున్నారు. అరగంట తర్వాత తిరిగి కార్యక్రమానికి హాజరు కావటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల మదగజ రాజా సినిమా ప్రమోషన్స్ లోనూ విశాల్ నీరసంగా కనిపించటం.. దానికి సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి.




## పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!



'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com